దిన పత్రిక తొలి సమయం

శనివారం , 11 - 4 -2026

# ములుగు పర్యటనపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం

## కార్యకర్తల సమావేశానికి భారీ ఏర్పాట్లు

తొలి సమయం కొత్తగూడ 10 ఏప్రిల్ 2026



తొలిసారిగా ములుగు జిల్లా నియోజకవర్గానికి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ విచ్చేస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో విశేష ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా జిల్లాలో నిర్వహించనున్న ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఏప్రిల్ 11వ తేదీ ఉదయం పది గంటలకు ములుగులోని ప్రసిద్ధ గట్టమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం కార్యకర్తల సమావేశం లలిత గార్డెన్ లో జరగనుంది.ఈ కార్యక్రమాలకు కొత్తగూడ మండలం సహా జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల కోఆర్డినేటర్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కిసాన్ సెల్, మహిళా విభాగం, యువజన విభాగం నాయకులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.ములుగు పర్యటన కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపుతుందని, పార్టీ బలోపేతానికి ఈ సమావేశం దోహదపడుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మద్యం మత్తులో ఓ వ్యక్తి ఆర్టీసీ బస్సుపై దాడి

### డ్రైవర్, కండక్టర్‌పై విచక్షణారహిత దాడి

### ప్రయాణికుల్లో భయాందోళన



తొలి సమయం కొత్తగూడ 10 ఏప్రిల్ 2026

మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి, ప్రయాణంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సును అడ్డుకుని, విధి నిర్వహణలో ఉన్న డ్రైవర్ మరియు కండక్టర్‌పై దాడి చేయడంతో పాటు బస్సు అద్దాలను ధ్వంసం చేసిన ఘటనకొత్తగూడ మండల పరిధిలో గురువారం సాయంత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనతో బస్సులో ఉన్న ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.వివరాల్లోకి వెళ్తే, కొత్తగూడ నుంచి నర్సంపేట వైపు బయలుదేరిన ఆర్టీసీ బస్సు, చిలకమ్మా నగర్ పాఖాల అటవీ మార్గం మధ్యలోకి చేరుకున్న సమయంలో, మద్యం మత్తులో ఉన్న వ్యక్తి అకస్మాత్తుగా బస్సును అడ్డుకున్నాడు. డ్రైవర్‌తో అనవసర వాగ్వాదానికి దిగిన అతడు, ఆవేశంతో రాయి తీసుకుని బస్సు అద్దాలను పగలగొట్టి, డ్రైవర్ మరియు కండక్టర్‌పై భౌతిక దాడికి పాల్పడ్డాడు.అటవీ ప్రాంతం కావడంతో పరిస్థితి ఎలా మారుతుందో తెలియక, బస్సులోని ప్రయాణికులు భయంతో వణికిపోయారు. నిందితుడు మద్యం మత్తులో తూలుతూ అసభ్య పదజాలంతో దూషించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడమే కాకుండా, విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ సిబ్బందిపై దాడికి పాల్పడిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించి పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం.

# హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం ర్యాలీ

### ఇల్లందు సబ్ జైల్లో ఖైదీలకు రక్త నమూనాల సేకరణ





తొలి సమయం, ఇల్లందు;ఏప్రిల్, 10

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈరోజు హెచ్ఐవి ఎయిడ్స్ మరియు సుఖ వ్యాధుల అవగాహన కార్యక్రమం ను ఇల్లందు ఏరియా హాస్పిటల్ లో నిర్వహించడంజరిగింది ఈ కార్యక్రమంలో హెచ్ఐవి, ఎయిడ్స్, మరియు సుఖ వ్యాధుల గురించి డాక్టర్ హర్షవర్ధన్ హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా వివరించడం జరిగింది. అనంతరం గాడ్ థెరిసా మహిళా మండలి ప్రాజెక్టు మేనేజర్ మైప వెంకటేశ్వర్లు గారు హెచ్ఐవి ఎయిడ్స్ గురించి మాట్లాడుతూ హెచ్ఐవి అనేది నాలుగు రకాలుగా వ్యాప్తి చెందుతుందని కలుషితమైన రక్త మార్పిడి తల్లి నుండి బిడ్డకు కలుషితమైన సూదులు చిరంజీవి మరియు అసురక్షతమైన లైంగిక సంబంధం వల్ల హెచ్ఐవి అనేది వస్తుందని చెప్పారు ప్రతి ఒక్కరు కూడా వారి యొక్క హెచ్ఐవి స్థితి తెలుసుకొని ఉండాలని చెప్పడం జరిగింది అనంతరం ఇల్లందు సబ్ జైల్లో ఖైదీలకి హెచ్ఐవి హెపటైటిస్ బిసి ల కొరకు రక్త నమోనాలను సేకరించడం జరిగింది మరియు వారికి కంటి పరీక్షలు టి. బి పరీక్షలు కూడా నిర్వహించడం జరిగింది. అనంతరం ఇల్లందు హాస్పటల్ సిబ్బంది ఐ సి టి సి సిబ్బంది జయరాజు గారు మరియు గాడ్ తెరిస్సా మహిళా మండలి సిబ్బంది కలిసి ర్యాలీని నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి మైపా వెంకటేశ్వర్లు ప్రాజెక్టు మేనేజర్ ,డాక్టర్ హర్షవర్ధన్ సూపర్డెంట్, డాక్టర్ రామ్ నివాస్ ఆర్ ఎం ఓ ,డాక్టర్ బన్సీలాల్ ఆర్ ఎం ఓ, జయ . నర్సింగ్ సూపర్డెంట్ కే జయరాజు , ఐ సి టి సి కౌన్సిలర్ ఫర్జానా బేగం, హెడ్ సిస్టర్ తెరిసా మహిళా మండలి సిబ్బంది జి ఎన్ ఎం , ఎం ఈ సి ఏ , ఓ ఆర్ డబ్ల్యు, లు పి ఈ లు. పాల్గొన్నారు.

# ఆదివాసీలకు నిజమైన ఇలవేల్పు

# కల్పవృక్షం ఇప్ప పూవు వృక్షం

### ప్రకృతి ప్రసాదం.. ఇప్పపువ్వు.

### ఆదివాసీ జీవన విధానంలో ప్రకృతి కేవలం

### ఆధారం కాదు ఆరాధ్యం

తొలి సమయం కొత్తగూడ 10 ఏప్రిల్ 2026







ఆదివాసీల ఇలవేల్పు కల్పవృక్షమైన ఇప్ప పూల మహిమ అడవిని ఆవాసంగా చేసుకుని ప్రకృతితో మమేకమై జీవించే ఆదివాసీల జీవన విధానంలో ఒక పవిత్ర స్థానాన్ని సంపాదించిన వృక్షం ఇప్ప చెట్టు. దీనిని వారు సాధారణ వృక్షంగా కాకుండా ఇలవేల్పు, కల్పవృక్షంగా భావించి భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. ఆదివాసీ జీవన విధానంలో ప్రకృతి కేవలం ఆధారం కాదు ఆరాధ్యం. ఆ ఆరాధ్యాల్లో అగ్రస్థానంలో నిలిచేది ఇప్ప చెట్టు. ఆదివాసీలకు నిజమైన ఇలవేల్పు కల్పవృక్షం.వేసవి వేళ ఈ చెట్టు పూసే పూల సువాసన అడవంతా పరచుకుంటుంది. పూలు నేలపై జారిపడగానే గ్రామాల్లో కదలిక మొదలవుతుంది. కొత్తగూడ, గంగారం, గూడూరు మండలాల్లోని గిరిజన, గిరిజనేతరులు సూర్యోదయానికి ముందే పిల్లలు, మహిళలు, వృద్ధులు అందరూ అడవిబాట పట్టి పూలను సేకరిస్తారు. ఇది కేవలం సేకరణ కాదు సంప్రదాయం, సంస్కృతి, జీవనాధారం.సేకరించిన ఇప్ప పూలను ఇళ్లకు తీసుకొచ్చి జాగ్రత్తగా ఆరబెడతారు. ఆరిన పూలతో పాటు ఇప్ప గింజల నుంచి తీసే పలుకులు గిరిజన సహకార సంఘాల ద్వారా విక్రయిస్తారు. ఈ ఆదాయంపైనే అనేక కుటుంబాల జీవనం నడుస్తుంది. ఇప్ప గింజల నుంచి తీసే నూనె వంటల్లో వాడుతారు. ఇది శరీరానికి బలాన్నిచ్చే ఔషధగుణాల నూనెగా భావించబడుతుంది. స్థానిక వైద్య సంప్రదాయాల్లో ఇప్పను సర్వరోగ నివారిణిగా గౌరవిస్తారు.ఆదివాసీలు ఇప్ప చెట్టును దేవతాస్వరూపంగా భావించి జాతరలు, పండుగలు నిర్వహిస్తారు. ఇప్ప చెట్టు నీడలో జరిగే ఆరాధనలు వారి ఆధ్యాత్మికతకు ప్రతీక. ఇప్ప పూలతో తయారుచేసే లడ్డూలు ఆరోగ్యకరమైన ప్రసాదంగా ప్రసిద్ధి చెందాయి.సాధారణంగా ఏజెన్సీ ప్రాంతాల్లో హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉండటం వల్ల ప్రసవ సమయంలో తల్లీబిడ్డలు మరణించే రేటు అధికంగా ఉంటుంది. రక్తహీనత వల్ల రోగనిరోధక శక్తి తగ్గి గర్భిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు గిరిజన సంక్షేమ శాఖ ఒక సరికొత్త మార్గాన్ని ఎంచుకుంది. భక్తులకు ప్రసాదంగా ఇప్ప లడ్డూ అందించే పవిత్ర స్థలం శ్రీ సీతా రామచంద్ర స్వామి టెంపుల్, భద్రాచలం. అలాగే ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన సమ్మక్క సారలమ్మ జాతర (మేడారం జాతర)లో కూడా ఇప్ప లడ్డూనే ప్రసాదంగా ఇస్తారు. ఇది ఇప్ప పూలకు ఉన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని తెలియజేస్తుంది.ఇలా ప్రకృతి ప్రసాదించిన ఇప్ప చెట్టు ఆదివాసీ జీవనాన్ని ఆర్థికంగా, ఆరోగ్యపరంగా, ఆధ్యాత్మికంగా నిలబెడుతోంది. నిజంగా ఇది వారికి ఇలవేల్పు కల్పవృక్షమే.

# రైతులతో దీక్ష విరమిపజేయించిన మాజీ మంత్రి హరీష్ రావు

తొలి సమయం, వనపర్తి ఏప్రిల్ 09







ఏదుల మండలం గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ కి వ్యతిరేఖంగా ధర్నా చేస్తున్న రైతులతో దీక్ష విరమిప జేయించిన మాజీ మంత్రి హరీష్ రావు.మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్.. రాజకీయాల కోసం చేస్తున్న దీక్ష కాదు.ఒకరు దత్తత అన్నాడు...ఒకాయన వలసల జిల్లా చేశాడు...అరవై ఏండ్లల్లో మీరు కట్టిన రిజర్వాయర్ లు 25 తొమ్మిది ఏండ్లల్లో అరవై ఐదు టీ ఏం సి ల రిజర్వాయర్ లు నిర్మించాం. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ మేజర్ పార్ట్ మేము పూర్తి చేసినం. మిగిలిపోయిన చిన్న చిన్న పనులు పూర్తి చేయడం చేత కావడం లేదు.మూడు సీజన్ లు పోయినవి.యాభై టీ ఏం సి లు నిలుపుకునే అవకాశం ఉండేది.అన్ని నీళ్ళు మన రిజర్వాయర్‌లలో ఉంటే మన పాలమూరు ఎట్లా ఉండేది.అనేక కేసులు వేసి ప్రాజెక్ట్ పనులకు అడ్డుకట్ట వేశారు.నల్లమల పులి కాదు..పిల్లి అది...కాలువ చేయడం చేతకావడం లేదు..కే ఎల్ ఐ లో వనపర్తి నియోజకవర్గం లేదు.నిరంజన్ రెడ్డి గారు ఒప్పించి వనపర్తికి నీళ్ళు ఇప్పించారు.గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ను బీ ఆర్ఎస్ ప్రతిపాదించింది. గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ అవసరం లేదని. ఏదుల నుండి నీళ్ళు పారుతాయని ఆనాడే చెప్పినం.మీ కమిషన్ ల కక్కుర్తి కోసం ఈ ప్రాజెక్టు నిర్మాణం చేయొద్దు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను జూరాల కాడ కట్టేది ఉండే అంటున్నారు.బుద్ధి వున్న ఎవరైన అది కరెక్ట్ అంటారా..జూరాల ఆయకట్టు క్రాప్ హాలిడే.. కల్వకుర్తి లిఫ్ట్ ఇప్పటికీ నడుస్తుంది. కాలువల్లో నీళ్ళు పోతున్నాయి.శ్రీశైలంలో రోజుకి రెండు టీ ఏం సి లు గుంజుతం అని డిజైన్ చేశారు.బీఆర్ఎస్ పాలమూరు జిల్లా ను అద్బుతంగా ప్రగతిపథంలో నడిపింది.రెండున్నర ఏండ్లలో పదివేల ఎకరాలకు నీళ్ళు ఇచ్చినవా? వలసలు వాపస్ అని బీఆర్ఎస్ హయాంలో వార్తలు రాసారు.పాలమూరు పచ్చని రంగు వేసుకున్నదని పేపర్లో హెడ్డింగ్ లు వచ్చాయి. కేరళలో కు వెళ్లి ఆరు గ్యారెంటీలు అమలు చేశామని అబద్దాలు చెప్తున్నారు. ఇక్కడ ఏం చేయలేదు గానీ..కేరళ వెళ్ళి అన్ని చేసేసాం అని మాటలు చెప్తున్నాడు.నాలుగు రైతుబంధులు ఎగ్గొట్టాడు... ఒక్కసారి మాత్రమే పూర్తిగా ఇచ్చాడు.వనపర్తి లో ఏ ఊరికి అయినా వెళ్దాం... రుణమాఫీ వంద శాతం పూర్తయితే నేను రాజీనామా చేస్తాను.కాకపోతే నువ్వు కూడా చేయాలి.వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తామని సంతకం వేసి ఇచ్చారు.రెండున్నర ఏండ్లు అయితే.ఇంకా ఆరు గ్యారెంటీ లు అమలు చేయవా ప్రభుత్వం తో పోరాడుతాం... మీ భూములు కాపాడుతాం..ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తాం.మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కామెంట్స్..రెండున్నర ఏండ్లుగా మోటర్ లు ఆన్ చేయడం లేదు..వట్టేంలో పంపు లు మునిగితే ఒక్కసారి కూడా అటు వైపు చూడలేదు.ఎస్ ఎల్ బీసీ లో మృతదేహాలను తీయలేక పోయారు.కాంట్రాక్టర్ లను బతికించడానికి గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేస్తాం అంటున్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను కావాలనే పెండింగ్ పెట్టార యూరియా బస్తాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు.బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కామెంట్స్ .మేడిగడ్డ బ్యారేజి కుంగిపోలేదు. కూల్చివేశారు..

# పిల్లల భవిష్యత్తు కోసం పోలీసుల స్నేహహస్తం

### ఖైదీల వేట కాదు..

### భవిష్యత్ తరాలకు కలల సాగు





తొలి సమయం కొత్తగూడ 10 ఏప్రిల్ 2026

కొత్తగూడ మండలంలోని పెగడపల్లి, గోవిందపురం గ్రామాలు నేడు అరుదైన భావోద్వేగ దృశ్యాలకు సాక్ష్యమయ్యాయి. శాంతి భద్రతల పరిరక్షణలో కఠినంగా కనిపించే పోలీసులు, ఈసారి పిల్లల భవిష్యత్తు కోసం స్నేహహస్తం చాచారు.శబరిష్, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆలోచనతో, తిరుపతి రావు డీఎస్పీ, వినయ్ సీఐల కార్యదక్షతతో ఈ కార్యక్రమం సాకారమైంది.నిన్నటి వరకు ఆ గ్రామాల వీధుల్లో పిల్లలు పాత టైర్లు, విరిగిన కర్రలతో ఆటలాడుతూ కనిపించేవారు. తమ కలలకు రెక్కలు లేవని, తమ గోడు వినేవారు లేరని భావించిన ఆ చిన్నారుల్లో ఈరోజు కొత్త ఆశ నింపింది ఈ కార్యక్రమం. ఖాకీ దుస్తుల్లో వచ్చిన పోలీసులు క్రికెట్ బ్యాట్లు, బంతులు, వాలీబాల్, రింగులు వంటి ఆట సామగ్రిని అందజేస్తూ “బాబూ.. బాగా ఆడుకో, దేశానికి పేరు తీసుకురా” అని దీవించిన దృశ్యం అక్కడున్న గ్రామస్తుల హృదయాలను కదిలించింది.ఎప్పుడూ ‘కేసులు’, ‘చట్టం’ గురించి మాట్లాడే అదే నోళ్లు, ఈరోజు పిల్లల భవిష్యత్తు గురించి మాట్లాడుతుండటం చూసి తల్లిదండ్రులు, వృద్ధులు కూడా కంటతడి పెట్టారు. ఈ క్రీడా సామగ్రి పంపిణీ కేవలం వస్తువులివ్వడం కాదు గ్రామీణ బాలల కలలకు పునాది వేయడం.ఈ సందర్భంగా పోలీసులు మరో ముఖ్య సందేశాన్ని కూడా ప్రజలకు అందించారు:“మన ఊరు మన బాధ్యత ప్రాణం విలువ తెలుసుకుందాం.. హెల్మెట్ ధరిద్దాం”గ్రామస్తులకు హెల్మెట్లు పంపిణీ చేసి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఇది కేవలం హెల్మెట్లు పంచడం మాత్రమే కాదు, వందల కుటుంబాలకు భరోసా ఇవ్వడం అని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.రేపు ఈ మట్టి నుంచి ఒక గొప్ప క్రీడాకారుడు వెలుగులోకి వస్తే, ఆ విజయానికి మూలం ఈరోజు పోలీసులు నాటిన ఈ చిన్న విత్తనమే అవుతుంది. ప్రజల భద్రతే కాదు, వారి భవిష్యత్తుపై కూడా పోలీసులుచూపుతున్నశ్రద్ధకుగ్రామస్తులుకృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా ప్రశ్నించే గొంతుక ప్రెస్ క్లబ్ కార్యదర్శి జహారాభి ఘనంగా జన్మదిన వేడుకలు

### ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్

తొలి సమయం, ఇల్లందు ;ఏప్రిల్, 10



ఘనంగా ఇల్లందు ప్రెస్ క్లబ్ కార్యదర్శి జహరాభీ పుట్టినరోజు వేడుకలు పలువురికి అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ ఇల్లందు ప్రజా ప్రశ్నించే గొంతుక ప్రెస్ క్లబ్ కార్యదర్శి జహరాభీ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి ఇల్లందులపాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో పాటు పలువురు పేదలకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా జహరాభీ మాట్లాడుతూ చిన్నారుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని విద్యార్థులు పలువురు పేదలు జహరాభీ ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సలీం తదితరులు పాల్గొన్నారు.

# పోటు రంగారావు ఎన్ఐఏ నోటీసు జారీ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం

### నామాల ఆజాద్‌ఎన్ఐఏ అక్రమ నోటీసును ఉపసంహరించుకోవాలి

### సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్



తొలి సమయం డెస్క్, హైదరాబాద్ ఏప్రిల్ 8 తారీకు 10:

సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ జాతీయ సహాయ కార్యదర్శి పోటు రంగారావు ఎన్ఐఏ నోటీసులు జారీ చేయడానికి సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు నామాల ఆజాద్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా ఉద్యమాలలో క్రియాశీలకంగా పాల్గొంటూ ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల పక్షాన కొట్లాడుతున్న నాయకులకు ఎన్ఐఏ నోటీసులు జారీ చేయడం దుర్మార్గం అన్నారు. విద్యార్థి దశ నుంచి కామ్రేడ్ పోటు రంగారావు పిడిఎస్యు లో క్రియాశీలక పాత్ర పోషించి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం, పోడు భూముల పోరాటాలలో, సామాజిక ఉద్యమాలలో, క్రియాశీలకంగా పాల్గొంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తున్న నాయకులు. ప్రజా సమస్యల పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు ప్రజాపక్షాన ఉండే నాయకులకు దుర్మార్గపు నోటీసులు పేరుతో వేధింపులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. అక్రమ నోటీసులు జారీ చేస్తూ ప్రజా ఉద్యమాలను అణచివేయాలని చూస్తే మరింత వేగంగా ప్రభుత్వాలపై నిరసన సెగలు తప్పవన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఉపయోగించుకొని ఉద్యమాలను అణిచివేయడం కోసం గతంలో ఢిల్లీ రైతులపై కేసులు, మేధావులపై కేసులు, విద్యార్థి నాయకుల పై ఉప కేసులు, నేడు ప్రజా నాయకులకు దుర్మార్గపు ఎన్ఐఏ నోటీసులు జారీ చేయడం ప్రజా పోరాటాలను అణిచి వేయడంలో భాగమేనన్నారు. పోటు రంగారావుకు ఎన్ఐఏ నోటీసులు జారీ చేయడం ప్రజా ఉద్యమాలను అణిచి వేయడంలో భాగమేనన్నారు. తక్షణమే వారికి జారీ చేసిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వ అణచివేత చర్యలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను నిర్మిస్తూ ప్రజా పోరాటాలను నిర్వహిస్తామన్నారు.